## పోడు భూముల సమస్యను పరిష్కరించాలి

**కొల్చారం, నవంబర్28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామానికి చెందిన 26 మంది పోడు భూముల రైతులు పోడు భూముల కొరకు సాగుతున్న సర్వేలో తమకు ఫారెస్ట్ అధికారులు, గ్రామ కార్యదర్శి అన్యాయం చేశారని, కావున తమకు న్యాయం చేయాలని సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ రమేష్‌ను కలిసి సమస్యను తెలపాని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రమేష్‌కు తమ పోడు భూముల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**దుబ్బాక, నవంబర్ 28, ప్రభాతవార్త:** దుబ్బాక మండలంలోని కమ్మర్‌పల్లి గ్రామంలో బిజెపి నాయకుడు పర్స చందు మాతృమూర్తి లక్ష్మి మరణించిన విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునం దన్ రావు బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధి త కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ పర్స నర్సింలు, బిజెపి నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, మచ్చ శ్రీనివాస్, మంద అనిల్ రెడ్డి, నాయకులు ఉన్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

# నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు

## ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి హరీష్‌రావు.. త్వరలోనే సామూహిక గృహ ప్రవేశాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గూడు లేని నిరుపేదల కోసం సిఎం కెసిఆర్ పైసా ఖర్చు లేకుండా..చెమట చుక్క పడకుండా డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన గూడు లేని 300 మంది నిరుపేదలకు డబుల్ బెడ్ రూంలు కేటాయించి పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇళ్లు సుమారు రూ.20 లక్షల విలువ ఉంటుందని లబ్దిదారుల ఎవరూ అమ్మిన, కిరాయిలకు ఇచ్చిన తిరిగి వాపస్ తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే మంచి రోజు చూసి సామూహిక గృహ ప్రవేశాలు చేయించడం జరుగుతుందన్నారు. త్వరలోనే మరో వెయ్యి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పేద వారు ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వంత స్థలం ఉన్న వారికి ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. డబుల్ బెడ్ రూం కాలనీలో పేదలకు అవసరమయ్యే సకల సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఇది మోడల్ కాలనీ అన్నారు. ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు తదిత రులు మాట్లాడారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, వరల కవి త సురేష్, కాటం శోభరాఘురామ్, గుండ్ల యోగి, గ్యాదరి రవీందర్, కలకుంట్ల మల్లికార్జున్, నాగరాజురెడ్డి, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, తహశీల్దార్ విజయసాయి, టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, పూజల చిన్న, సాకి అనంద్ తదితరులు పాల్గొన్నారు.


లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి హరీష్‌రావు

### త్వరలోనే గ్రూప్-4 ద్వారా 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్

డబుల్ బెడ్ రూం కాలనీ కెసిఆర్ నగర్‌లో రూ. 5 కోట్ల 42 లక్షలతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేశారు. అలాగే గ్రంధాలయం,కాంపౌడ్ వాల్ నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు. కెసిఆర్ నగర్ గుండ్ల చెరువు వద్ద లక్షా 50 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచి నీటి ట్యాంకు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. పోలీసు ఔట్ పోస్టు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే గ్రూప్-4 ద్వారా 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, సీపీ శ్వేత, అడిషనల్ డీసీపీ సందెపోగు మహేందర్, నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, టూ టౌన్ సీఐ రవికుమార్ పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సుడా కార్యాలయం ఆవరణలో రూ.39 లక్షలతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లను మంత్రి తన్నీరు హరీష్‌రావు సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు


అటవీశాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో ఏసిపి వాసాల సతీష్

## అటవీశాఖకు అండగా పోలీస్ రక్షణ

### ఏసిపి వాసాల సతీష్

**హుస్నాబాద్,నవంబరు28,ప్రభాతవార్త :** అటవీశాఖ అధికారులకు పోలీస్‌శాఖ అండగా నిలుస్తుందని హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి,సిద్దిపేట కమిషనర్ శ్వేత ఆదేశాలకు అనుగుణంగా ఈ రోజు హుస్నాబాద్ అటవీశాఖ కార్యాలయాన్ని సందర్శించి ఎఫ్ఆర్‌వో సందీప్‌తో సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పోడు భూముల వ్యవహారంలో జరిగిన అనర్థతకు సంబంధించి హుస్నాబాద్ అటవీశాఖా అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ పోలీస్‌శాఖ అటవీశాఖకు ఎలాంటి రక్షణ చర్యలకైనా సిద్దంగా ఉంటుందని ఇందుకు అటవీశాఖ అధికారులు ముందస్తుగా పోలీస్‌శాఖకు సమాచారం అందించాలని సూచించారు.ఇలా వ్యవహరించిన పక్షంలో తమ పోలీస్‌శాఖ ఎలంటి రక్షణ చర్యలకైనా సిద్దంగా ఉంటుందని వాసాల సతీష్ స్పష్టం చేశారు. అటవీశాఖకు సంబంధించి పోడు భూముల వ్యవహారంలో దాడులకు పాల్పడే సమయంలో తమ పోలీస్‌శాఖకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.అటవీ అధికారుల రక్షణ కోసం పోలీస్‌శాఖ పిద్దంగా ఉంటుందని వారి విధుల నిర్వహణకు అడ్డగించినా ఆటంకం కలిగించినా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటూ అటవీశాఖ అధికారులను రక్షించే బాధ్యతను తీసుకుంటామని ఏసిపి వాసాల సతీష్ వెల్లడించారు.ఈ సమవేశంలో హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్,హుస్నాబాద్ ఎస్ఐ సజ్జనపు శ్రీధర్,ఫారెస్ట్ అధికారి సందీప్,హుస్నాబాద్ రేంజ్ ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంటు వైర్ల దొంగతనం వల్లే డబుల్ ఇళ్ల పంపిణీ ఆలస్యం

### రూ.6కోట్ల పనులు ప్రారంభం : ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి


అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**రామాయంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలో మూడు వందల డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని, పనులు పూర్తయిన తర్వాత ఆ ఇళ్లల్లో కరెంటు దొంగతనం జరగడం వల్లే ఆలస్యం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం నాడు రామాయంపేట పట్టణంలో టియుఎఫ్ఐడిసి ద్వారా మంజూరైన 6 కోట్ల రూపాయల పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంత స్థలం ఉన్నవారు. ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం నుండి మూడు లక్షల రూపాయలు ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు. వీలైనంత తొందరలోనే గృహాలను అర్హులైన వారందరికీ ఇస్తామని తెలిపారు. టియుఎఫ్ఐడిసి ద్వారా రామాయంపేట పట్టణంలో అభివృద్ధి పనుల కోసం 9 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, వీటి పనులు డిసెంబర్ లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత మరో ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయిస్తానని ఆమె హామీ ఇచ్చారు. మెదక్ బైపాస్ రోడ్డు నుండి దౌల్తాబాద్ రోడ్డు వరకు రోడ్డ వెడల్పు కోసం ఏడు కోట్ల రూపాయలు మంజూరు కాగా ఆనిధులు సరిపోకపోవడంతో మరో 5 కోట్ల 40 లక్షల రూపాయలకు నివేదికలు పంపించామని, నిధులు మంజూరు కాగానే పనులు పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. రామాయంపేట పట్టణానికి సంబంధించిన మురికినీరు మల్లెచెరువులోకి వెళుతుందని, వాటిని మళ్లించి ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసరా పింఛన్లు అందరికీ ఇచ్చామని, మిగిలిపోయిన వారు అడపా దడపా ఉంటే వారికి కూడా త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం, కౌన్సిలర్లు గజవాద నాగరాజు, దేవుని జయరాజు, దేమె యాదగిరి, చిలుక గంగాధర్, బొర్ర అనిల్‌కుమార్, టీఆర్ఎస్ నాయకులు పుట్టి యాదగిరి, చంద్రపు కొండల్‌రెడ్డి, దేవుని రాజు, మానెగల్ల రామకిష్టయ్య, పోచమ్మల ఐలయ్య, చింతల రాములు, ధర్మారం సిద్దరాంరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సిద్దరాములుతో పాటు పలువురు ఉన్నారు.

## పెండింగ్ ఉన్న మిల్లర్లందరూ గడువులో కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో కలిసి సోమవారం జిల్లాలో కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ పెండింగ్ ఉన్న పలు రైస్ మిల్లులను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గాడిచెర్లపల్లిలోని గాయత్రీ ఇండస్ట్రీస్, హిమజ ఇండస్ట్రీస్, సిద్దిపేటలో ధాన్యం విలువలను తనిఖీ చేశారు. అలాగే పెండింగ్ ఉన్న మిల్లర్లందరూ ప్రభుత్వ నిర్ణీత గడువులో కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ చేయాలని అదేశించారు. ధాన్యం దిగుమతిలో ఎలాంటి అలస్యం చేయకుండా ఉండాలని జిల్లాలోని రైస్ మిల్లర్లకు సూచించారు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన శాఖా పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు గాడిచెర్లపల్లిలో అయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వసతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం చేయొద్దన్నారు. జిల్లాలో ఇప్పటీ వరకు 1,83,095 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 416 కొనుగోలు కేంద్రాల ద్వారా 39,400 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 244 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. అయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి హరీష్, సివిల్ సప్లై ఉప తహశీల్దార్లు తదితరులు ఉన్నారు.


మిల్లును తనిఖీ చేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

# దళితబంధు పథకంలో కామ్రేడ్‌లకు వాటా ఇవ్వాలి

## ముఖ్యమంత్రి ఎదుట సిపిఐ ప్రతిపాదన

**హుస్నాబాద్,నవంబరు 28,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన దళిత బంధు పథకంలో తెలంగాణలోని టిఆర్ఎస్(బిఆర్ఎస్)పార్టీకి అండగా నిలుస్తు చేయూతనిస్తున్న తమకు సైతం పథకంలో వాటాను కల్పించాంటూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రతిపాదనలు ఇచ్చి ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.ఈ విషయంపై దళిత వర్గాలకు పెట్టుబడి సాయం కింద చేయూతనిచ్చేందుకు చేపట్టిన ఈ పథకంలో అసలుసిసలు నిఖార్సయిన కామ్రేడ్లు నిజమైన అట్టడుగు వర్గాన ఉన్న నిరుపేదలని కాలిన కడుపులతో ఎండి డొక్కలుగా శిక్కిశల్యమవుతున్న ఈ కామ్రేడ్లకు అండగా నిలవాల్సిన బాధ్యత ఎంతైనా తెలంగాణ ప్రభుత్వానికి ఉందని ముఖ్యమంత్రిని తీవ్ర ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.తెలంగాణ ప్రాంతంలోని 119అసెంబ్లీ నియోజకవర్గాల్లోని మండలాలకు కలిసి ఒక్కో నియోజకవర్గానికి 200చొప్పున దళిత బంధు పథకాన్ని కేటాయించాలని పట్టుబడుతున్నట్లు తెలిసింది.సాధారణ ఎన్నికల సమయంలో పొత్తును కుదుర్చుకుని పొత్తులో సిపిఐ పార్టీకి కేటాయించే సీట్ల పొత్తుల విషయంలో ఆ సమయంలోనే ఒప్పందం కుదుర్చుకుంటామని కానీ ఈ పరిస్థితుల్లో కడు పేదలైన బక్కచిక్కిన కామ్రేడ్లను అక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఐంతైనా ఉందని బలంగా వాదిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తెలిసింది.శాసనసభ సీట్ల విషయంలో పొత్తుల విషయంలో అపుడు మాట్లాడుకునే పక్షంలో కొన్ని సీట్లయినా కేటాయిస్తూ ఇంకొన్ని సీట్ల విషయంలో శాసనమండలికి కేటాయించిన పక్షంలో దళితబంధు విషయంలో వామపక్ష పార్టీలను నమ్ముకున్న దళిత కుటుంబాలకు న్యాయం చేసే విషయంపై వామపక్ష పార్టీలు తీవ్రంగా ఒత్తిడి తీసుకురావాలని యోచన చేస్తున్నట్లు సమాచారం.ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుని సిపిఐ పార్టీతో కుదిరిన పక్షంలో దళితబంధు పథకం సిపిఐ పార్టీలోని పేదలకు వర్తింపచేసే ఆలోచనలో తలమునకలై ఉన్నట్లు సమాచారం.ఈ క్రమంలోనే భారత రాష్ట్ర సమితి పార్టీని జాతీయ స్థాయిలో విస్తరణ చేసే క్రమంలో దేశంలో పశ్చిమబెంగాల్,కేరళ,త్రిపుర లాంటి రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో బిఆర్ఎస్‌ను వెంటేసుకుని తమ వంతుగా జనంలోకి తీసుకెళతామని బలీయంగా గుర్తు చేస్తున్నట్లు వినికిడి.ఈ నేపధ్యంలో 119నియోజకవర్గాలకు గాను నియోజకవర్గానికి 200 చొప్పున దళితబంధు పథకంలో కామ్రేడ్లకు వాటా ఇచ్చినట్లయితే 2380దళిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని లేని పక్షంలో కనీసం కొన్ని దళితబంధు కార్యక్రమంలో తగ్గించి వామపక్షాలకు కేటాయించి ఇచ్చిన పక్షంలో 17వందలకు పైగా దళిత కుటుంబాలకు న్యాయం చేసిన వారమవుతామని సిపిఐ పార్టీ భావిస్తున్నట్లు సమాచారం.



తెలంగాణ రాష్ట్రంలో దళితబంధు పథకం దృశ్యం (సేకరణ)


ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి సర్టిఫికెట్లు అందిస్తున్న సీపీ శ్వేత

## ఉద్యోగ సాధనే లక్ష్యంగా పట్టుదలతో ప్రయత్నం చేయాలి : సీపీ శ్వేత

**సిద్దిపేట రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త:** నిరంతర కృషితో ఉద్యోగ సాధన చేయాలని ఉద్యోగ సాధనే లక్ష్యంగా మరింత పట్టుదలతో ప్రయత్నం చేయాలని సీపీ శ్వేత అన్నారు. సిద్దిపేట పట్టణంలోని బాలుర హై స్కూల్ మైదానంలో పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షల్లో క్వాలిఫై అయిన మహిళా అభ్యర్థులకు నిర్వహిస్తున్న ఉచిత ఫిజికల్ శిక్షణ శిబిరాన్ని సోమవారం సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర మంత్రి హరీష్‌రావు సహాయ సహకారాలతో పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ ప్రిలిమినరీ టెస్ట్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల పట్టణాలలో ఫిజికల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి మెట్టు ఎక్కడం జరిగిందని మ రింత బాగా కృషి ఫిజికల్ టెస్ట్‌లో మెరిట్ సాధించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా పురుషులకు 1600 మీటర్ల రన్నింగ్, మహిళలకు 800 మీటర్ల రన్నింగ్ ప్రాక్టీస్ చేయిండచం జరుగుతుందన్నారు. ఉద్యోగ సాధన ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ మానసికంగా శారీరకంగా సిద్దంగా ఉండాలని మంచి అహారం తీసుకోవాలన్నారు. ఫిజికల్ టెస్టులో ఎలా విజయం సాధించాలో తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు శ్రీధర్‌రెడ్డి, తిరుపతి, పీఈటీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రోత్సాహకాలు

సిద్దిపేట పోలీసు కమీషనరేట్ పరిధిలో ఫంక్షనల్ వర్టికల్ వారిగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి కేపీ(కేపీఎల్ రివార్డ్స్‌ను సీపీ ఎన్.శ్వేత చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సీపీ ఎన్.శ్వేత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళాల సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారిగా పోటీ పడి విధులు నిర్వహించి రివార్డులు పొందాలన్నారు. అంకితభావంతో కష్టపడి పని చేస్తు పోలీసుశాఖలో తప్పకుండ గుర్తింపు లభిస్తుందన్నారు. అలాగే రాష్ట్ర డీజీపీ నుంచి కామాండేషన్ సర్టిఫికెట్స్ పొందిన అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, ఎఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ చల్లా దేవరెడ్డి, చిన్నకోడూరు ఎస్ఐ శివానందంలకు కమాండేషన్ సర్టిఫికెట్లు సీపీ అందజేసి అభినందించారు. జిల్లాలోని 58 మందికి కెపిఐ రివార్డ్సు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, అడిషనల్ డీసీపీ ఎఆర్ సుభాష్‌చంద్రబోస్, ట్రాఫిక్ ఏసీపీ ఫణిందర్, సీసీఆర్బీ ఏసీపీ చంద్రశేఖర్, దుబ్బాక సీఐ కృష్ణ, రూరల్ సీఐ జానకీరామ్‌రెడ్డి, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ రఘుపతిరెడ్డి, చిన్నకోడూరు ఎస్ఐ శివానందం, దుబ్బాక ఎస్ఐ మహేందర్, మిరుదొడ్డి ఎస్ఐ శ్రీధర్‌గౌడ్, అర్ఎస్ఐ వెంకటరమణ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసైన్‌మెంట్ భూములకు

# కొత్త పట్టాపాస్ బుక్కులు ఇవ్వాలి

### కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**జోగిపేట, నవంబర్ 28, ప్రభాతార్త:** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి సర్వే నెంబర్ 6లో అసైన్‌మెంటు భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు వెంటనే కొత్త పాస్‌బుక్కులు ఇవ్వాలంటూ కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మానిక్ డిమాండ్ చేశారు. సోమవారంనాడు జోగిపేటలోని తహశీల్దారు కార్యాలయం ముందు గ్రామానికి చెందిన రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి గ్రామంలో మొత్తం 90మంది ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఇచ్చిన భూమిలో సాగుచేసుకుంటు బ్రతుకుతున్నారని, వారికి వన్‌బి కూడా ఇచ్చారని, అయితే కొత్త పాస్‌బుక్కులు లేకపోవటంతో రైతు బంధు పొందలేక పోతున్నారని తెలిపారు. దీనివల్ల నిరుపేద దళిత, గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. అందుకని ధరణిలో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించ రైతులకు న్యాయం చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా భూములు సాగు చేసుకుంటున్న అసైన్‌మెంట్ పట్టాలున్న రైతులకు ఈ దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం 98మంది రైతులకు కొత్త పాస్‌బుక్కులు ఇచ్చేంతవరకు పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు డాకూరు మల్లేషం, కేవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, నాయకులు రాములు, మల్లేశం, రైతులు లక్ష్మన్‌నాయక్,ఆశయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.



కొండారెడ్డిపల్లిలో పాత పాస్‌బుక్కులను ప్రదర్శిస్తున్న రైతులు

# ముప్పై ఏళ్ల కల నెరవేరింది

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**కొండపాక, నవంబర్ 28, ప్రభాతవార్త :** కుకునూర్‌పల్లిలో దీని చుట్టూ పక్కల గ్రామాల ప్రజల 30 యేండ్ల కల నెరవేరి మండల కేంద్రం ఏర్పాటు కావడంతో ఇక్కడి ప్రజల ముఖ:ల్లో సంతోషం కనిపిస్తుందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం సీఎం కెసిఆర్ జిల్లాలు, డివిజన్‌లు, మండల కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. కుకునూర్‌పల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహశీల్దార్, జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని అయన సోమవారం ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజా శర్మ, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. 15 గ్రామ పంచాయతీలు 20 వేల జనాభాతో కలిపి కుకునూర్‌పల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఇదంతా కేవలం సిఎం కెసిఆర్ దృఢ సంకల్పం వలనే సాధ్యమైందన్నారు. సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలపిరు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ఎక్కడ జరగడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అపేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. రైతుల మోటర్లకు మీటర్లు పెట్టనందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన రూ.6 వేల కోట్లను నిలపివేసిందన్నారు. భూములరిజిస్ట్రేషన్‌ల కోసం కొండపాక, గజ్వేల్ వెళ్ళాల్సిన అవసరం లేకుండా కుకునూర్‌పల్లిలోనే రిజిస్ట్రేషన్లు చేసుకోవడం జరుగుతుందన్నారు. అన్ని హంగులతో కుకునూర్‌పల్లి మండలాన్ని అదర్శంగా తీర్చిదిద్దుకుందామన్నారు. ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి కోరిక మేరకు ఐటిసి బిల్డింగ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. మండల కేంద్రం ఏర్పాటు కోవడానికి సర్పంచ్ పొల్కంపల్లి జయంతినరేందర్, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్‌లు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, సర్పంచ్ జయంతినరేందర్, ఎంపిటిసిల ఫోరం నాయకులు దేవి రవీందర్, పొల్కంపల్లి నరేందర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు చిట్టి దేవేందర్‌రెడ్డి, లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మహిపాల్, కిరణ్‌కుమార్, వసంతరుషి, దశరథం, విజయేందర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, ర్యాగల సుగణ, అమరవతి, అశ్వీని ప్రశాంత్, బక్కి వెంకటయ్య, శ్రీనివాస్, భూములుగౌడ్, కాసం నవీన్, మహదేవ్‌గౌడ్, నూనె కుమార్ యాదవ్, ఎం.డి.అహ్మద్, కొల సద్దుఇ, కొల శ్రీనివాస్, అనంతుల నరేందర్, రమేష్‌రెడ్డి, దశరథం, లగిశెట్టి కనకయ్య,ఈగ స్వామి, దేవి నర్సింలు తదితరులు పాల్గొన్నారు కాగా మంత్రి హరీష్‌రావు కుకునూర్‌పల్లితో పాటు మండల ప్రజల ఘనస్వాగతం పలికారు.అంతకు ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవిష్కరించారు.


కుకునూర్‌పల్లి సమావేశంలో మంత్రి హరీష్‌రావు


రామవరంలో సిసి రహదారి పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపిపి

## రామవరంలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

**అక్కన్నపేట, నవంబరు 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామవరం గ్రామంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ కేటాయించిన రెండు లక్షల రూపాయల నిధులతో సిసి రహదారి నిర్మాణ పనులకు సోమవారం ఎంపిపి మాలోతు లక్ష్మిభీలూనాయక్ ప్రారంభించారు. రామవరం గ్రామంలో రచ్చ సత్యనారయణ ఇంటి నుండి కర్ణకంటి లక్ష్మినారాయణ ఇంటివరకు సిసి రహదారి నిర్మాణం ఉంటుందని మాలోతు లక్ష్మి వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపిటిసి లింగాల శ్రీనివాస్, పంచాయతీ వార్డు సభ్యులు కర్ణకంటి రాజన్న, బానోతు బాస్కర్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎడబోయిన మధుసూదన్, సాధు ప్రతాపరెడ్డి, లింగాల రాజయ్య, ఎడమల శ్రీకాంత్‌రెడ్డి, గజ్జల వీరస్వామి, పొన్న గంగాధర్, లింగాల నర్సింహులు, కంసాని రాజు, లింగాల వినీత్, లింగాల చందు, పొన్న ప్రవీణ్, గజ్జెల రమేశ్, దిడిగం చింటు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్మిక వ్యతిరేక పార్టీ

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**


బీఎంఎస్ నుంచి మంత్రి సమక్షంలో టిఆర్ఎస్‌కెవిలో చేరుతున్న దృశ్యం

బీజేపీ కార్మికుల వ్యతిరేక పార్టీ అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. క్యాంపు కార్యాయలంలో సోమవారం మిట్టపల్లి అర్చ్ ఫ్యాక్టరీ కార్మికులు బీఎంఎస్ నుంచి టిఆర్ఎస్‌కేవీలో మంత్రి సమక్షంలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక ప్రాంతం పారిశ్రామికంగా పెరగాలంటే నీటి లభ్యత, విద్యుత్, రైలు సౌకర్యం ఉండాలన్నారు. వచ్చే మార్చి కల్లా సిద్దిపేటకు రైలు వస్తుందన్నారు. ఎల్కతుర్తి నుంచి రామయంపేట-మెదక్ వరకూ నేషనల్ హైవే నిర్మాణం జరుగుతుందని చెప్పారు. దీంతో సిద్దిపేట పారిశ్రామిక వాడగా రూపురేఖలు మారనున్నాయన్నారు.

**చండియాగంలో పాల్గొన్న మంత్రి...**

సిద్దిపేట పట్టణంలోని వేములవాడ కమాన్ అవరణలో కృష్ణజ్యోతి స్వరూపనంద స్వామి పర్యవేక్షణలో జరుగుతున్న శ్రీకృష్ణ కాల చక్ర అయుత చండియాగంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. 78వ విశ్వ శాంతి యాగం సందర్భంగా శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకాన్ని నిర్వహిస్తుండడంతో శ్రీరామ పాదుకలను స్వామి వారికి సమర్పించారు. అయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పోరుకు అండగా నిలుస్తాం

**- సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి**

**హుస్నాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లో సబ్ కోర్టు ఏర్పాటు కోసం న్యాయవాదులు చేస్తున్న పోరుకు సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి మద్దతు తెలిపారు. సోమవారం ఆమె న్యాయవాదులు చేస్తున్న రిలేదీక్షలకు సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుస్నాబాద్‌లో సబ్‌కోర్టు ఏర్పాటయ్యేవరకు న్యాయవాదుల పక్షాన నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు ఎగురి రవిందర్‌రెడ్డి, సూదుల సురేష్, శ్రీధర్‌రెడ్డి, పొన్నాల అశోక్, రియాజ్, శ్రీకాంత్, శ్రీనివాస్, సిద్దురెడ్డి, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

## మల్లన్నస్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే


మాద్రిలో మల్లన్నస్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్ (కోహీర్), నవంబరు 28, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని మాద్రిలో శ్రీ మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాల్లో సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ఉత్సవాలకు చేరుకున్న ఎమ్మెల్యేను ఉత్సవ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్ఎస్ కోహీర్ మండల అధ్యక్షులు నర్సింహులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ సభ్యులు బంరు రామకృష్ణ, గ్రామ సర్పంచ్ రమేష్, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవికిరణ్, సర్పంచులు నర్సింలు, సంగారెడ్డి నాయకులు సతీష్, వాజీద్ అస్లం, ప్రేమ్‌కుమార్, రాచయ్య తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాల్వల నిర్మాణంలో నాణ్యత పాటించాలి


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్

**దుబ్బాక, నవంబర్ 28, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న మురికి కాల్వల నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని పురపాలక కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. సోమవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో జరుగుతున్న మురికి కాల్వల నిర్మాణ పనులను పరిశీలించారు. వీలైనంత తొందరగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**బొంరాస్‌పేట్,నవంబర్28,ప్రభాతవార్త:** నూతన మండలం దుద్యాల్‌లోని నేతాజీ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా తయారై విద్యార్థులకు పాఠ్యంశాలు బోధించారు.ప్రధానోపాధ్యాయులుగా ఎన్ అజయ్,ఎంఈఓ గా శ్రీకాంత్‌గౌడ్,ఉపాధ్యాయులుగా ఆశోక్,నవీన్, రమేష్, మధులత, స్వాతిక, షేక్ ముదసర్,గణేష్,హరిప్రసాద్, రాఘవేంద్ర,అరుణ్‌కుమార్ విద్యార్థులకు బోధించారు.కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం మానస, కారస్పాండెంట్ శ్రీనివాస్‌గౌడ్,రాములు,ఉపాధ్యాయులు జయశ్రీ,లక్ష్మి పాల్గొన్నారు.


సిద్దిపేటలో జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం


చిన్నకోడూరులో నివాళులర్పిస్తున్న దృశ్యం


బెజ్జంకిలో నివాళులర్పిస్తున్న దృశ్యం

# మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

**సిద్దిపేట రూరల్/చిన్నకోడూరు/బెజ్జంకి, నవంబర్ 28, ప్రభాతవార్త :**

సామాజిక విప్లవోద్యమ పితామహుడు మహాత్మా జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి వేడుకలను సోమవారం డిసిసి ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్య చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్‌లోగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగ, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం నింపి హక్కుల కోసం పోరా టం చేసి సాధి కారత కోసం కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.డి. ఇమామ్(అత్తు), కలిం, ముద్దం లక్ష్మి, మున్నా, సామల సంతోష్, సందీప్, మమత, పద్మ, రాకేష్, దిలీప్, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

మహాత్మాజ్యోతిరావు పూలే 132 వర్ధంతి వేడుక లను చిన్నకోడూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ సమీపంలోగల మహాత్మాజ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్య క్షులు జంగిటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎటి అంజనేయులు, బబ్బురు బాలక్రిష్ణ, ఇట్టబోయిన రవి, పొర్ల రాజు, గుండాల మహేందర్, కటికం రవి తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**


హుస్నాబాద్‌లో మహాత్మాజ్యోతిరావుపూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం


పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

దేశంలో మహిళలకు చదువు ముఖ్యమని మహిళా విద్యకు మార్గదర్శిగా నిలిచిన ఘనత మహాత్మాజ్యోతిరావు పూలేదేనని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్ అన్నారు. మహాత్మాజ్యోతి రావు పూలే 132వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మాజ్యోతిరావుపూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, పలు పార్టీల నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, పెద్దోల్ల శ్రీనివాస్ యాదవ్, దీటీ బాలనర్సు, మద్దూరి పర్శ రాములు, ఉప్పులేటీ బాబు, లింగాల బాబు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మహాత్మాజ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నవభారత్ డైరెక్టర్ గంగరవణి రవిందర్ ,ప్రిన్సిపాల్ వినీశ్‌కుమార్, నియోజకవర్గ సెల్‌కన్వీనర్ పచ్చిమట్ల శ్రీకాంత్‌గౌడ్, మైనార్టీసెల్ అధ్యక్షులు మహ్మద్ ఇంతియాజ్, సామాజిక కార్యకర్త పచి , మట్ల జగదీష్, మాలమహానాడు సోషల్‌మీడియా ఇంచార్జి సదానందం, రాజునాయక్ పాల్గొన్నారు.

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో...**

**హుస్నాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పూలే ఎంతో కృషి చేసారని టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి అన్నారు. సోమవారం మహత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు వడ్డేపల్లి మల్లేశం, వివిధ సంఘాల నాయకులు వెన్న రాజు, మల్లేశం, చిత్తారి రవీందర్, రామస్వామి, వెంకట నర్సయ్య, వెంకటయ్య, సురేష్, పోలోజు రవీంద్రచారి, బోయిని సురేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ఎన్‌ఈపి రద్దుకై కోటి సంతకాల సేకరణ

**బొంరాస్‌పేట్, నవంబర్ 28, ప్రభాతవార్త :** టీఎస్‌యుటీఎఫ్ బొంరాస్‌పేట్ మండల శాఖ అధ్వర్యంలో సోమవారం నాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిపిఎస్, ఎన్‌ఈపి 2020 రద్దు కొరకు కోటి సంతకాల సేకరణకార్యక్రమంలో భాగంగా సతకాల సేకరణ నిర్వహించడం జరిగిందని యుటీఎఫ్ నాయకు లు రాజ శేఖర్, గౌరారం గోపాల్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా (కార్)జాత కార్యక్రమం ద్వార ఉపాధ్యాయులచే సంతకాల సేకరించి రాష్ట్రపతికి నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. సిపిఎస్‌ను అంతం చేయాలని ఓపిఎ స్ని పునరుద్దరించాలని ఉపాధ్యాయులు ముక్తకంఠంతో కోరారు.

## కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలి : రమేష్ గౌడ్

**యాచారం, నవంబర్ 28 ప్రభాతవార్త**

పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంక్షేమ పథకాల రథసారధి ము ఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పార్టీలు, కులమతాలకతీతంగా గడప గడపకు అందుతున్న సంక్షేమ పథకాలను అందిస్తూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నల్లవెల్లి, కొత్తపల్లి, తక్కళ్లతండా, సింగారం, నానక్‌నగర్, అయ్యవారిగూడ గ్రామాల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశానుసారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామశాఖల ఆధ్వర్యంలో సమావేశాలను నిర్వహించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా, ప్రజల్లో చైతన్యం, ప్రభుత్వ పథకాలపై ప్రజల ఆదరణ వంటి విషయాలపై పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లి గెలుపే లక్ష్యంగా ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, ఆయా గ్రామశాఖల అధ్యక్షులు కాసాని రవి, కొంగళ్ల యాదగిరి, ఆర్. భాస్కర్, బోడ రాజు, పులినర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**మేడ్చల్, నవంబర్ 28 ప్రభాతవార్త :** మేడ్చల్ జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించే దుకు మేడ్చల్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్ రావు అన్నారు.సోమవారం రోడ్డు ప్రమా దాల నియంత్రణకు మేడ్చల్ చెక్ పోస్టులో బ్లింకర్స్‌ను డిసిపి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..మేడ్చల్ ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ సిబ్బంది తమ సొంత ఖర్చుతో బ్లింక ర్స్‌ను ఏర్పాటు చేయించడం అభినందనీయమని అన్నారు.మేడ్చల్ నుండి డబిర్ పుర్ దారిలో 7 బ్లాక్ స్పాట్లు ఉన్నాయని డిసిపి శ్రీనివాస్‌రావు తెలిపారు.గ 3నెలలతో పోల్చుకుంటే మేడ్చల్‌లో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో బాలనగర్ డిసిపి సందీప్,బాలనర్ ట్రాఫిక్ ఎసి పి చంద్ర శేఖర్ రెడ్డి,పెట్ బషిరాబాద్,ఎసిపి వివిఎస్ రామ లింగ రాజు, మేడ్చల్ ట్రాఫిక్ సిఐ బిఎన్ఎస్ రెడ్డి,మేడ్చల్ సిఐ రాజశేఖర్ రెడ్డి,సబ్ ఇన్స్ పెక్టర్లు పోలీసులు పాల్గొన్నారు.

## పాటు కాల్వ కబ్జాలపై వస్తున్న ఆరోపణలో ఏ మాత్రం నిజం లేదు

**కొత్తూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీలోని సర్వే నెం.1 9,20లలో ఏర్పాటు చేసిన గణపతి కాలనీ వెంచర్‌పై కొత్తూర్ యువకుడు శివచారి చేసిన ఆరోపణలతో ఎటువంటి నిజం లేదని గతంలో ఆ భూమిని వెంచర్ కోసం విక్రయించిన రైతులు తెలిపారు. ఇది కేవలం శివచారి తన స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న ఆరోపణలని, గతంలో మేము విక్రయించిన భూమిలో ఎటువంటి పాటు కాలువ లేదని, ఇప్పుడు మనుగడలో ఉన్న 10పిట్ల కాలువను కూడా తామే వెంచర్ యజమానితో మాట్లాడి ఏర్పాటు చేయించామని గతంలో ఈ పొలాలను విక్రయించినటువంటి గాలి గాని యాద య్య, జంగగళ కృష్ణయ్య, కర్రోళ్ల సురేందర్ రైతులు తెలిపారు. ఈ విషయాన్ని నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. గణపతి కాలనీలో పాటు కాలువ ఉన్నదని ఆరోపణలు చేసే శివచారికి ఆ పాట కాలువ మా పొలం దగ్గరే పుట్టలేదని, మా పొలాలకు పై వైపు ఉన్న భూముల్లో కూడా పాటు కాలువ ఉం టుందన్న విషయం తెలియదా లేక ఆ విషయాన్ని నిరూపించడానికి చేతకావడం లేదా అని ప్రశ్నించారు. ఒకవేళ నక్ష ప్రకారం సాయిరెడ్డి చెరువు నుండి కాశన్న కుంట వరకు పాటు కాలువ ఉంటే ఆ కాలువ ప్రయాణిస్తున్న అన్ని పొలాల్లో మున్సిపల్ వారు తీసుకునే చర్యలకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు.

## ప్రతి ఒక్కరూ సహాయం చేసే గుణం అలవర్చుకోవాలి

**పెద్దేముల్, నవంబరు 28, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతిఒక్కరు సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని గాజీపూర్ సర్పంచ్ వీరప్ప అన్నారు.పెద్దేముల్ మండలంలోని గాజీపూర్ గ్రామంలో పునర్నిర్మాణం చేపడుతున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి అదే గ్రామానికి చెందిన మంతటి బసప్ప పెద్ద కుమారుడు హుబ్లి నరేష్ మొదటగా రూ.5 లక్షలు విరాళం అందజేసారు. సోమవారం హుబ్లిలో మరో రూ.3 లక్షలు గ్రామస్తులకు అందజేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరప్ప, కో ఆప్షన్ సభ్యులు నసీర్, ఆలయ కమీటి చైర్మెన్ తడకల శ్రీనివాస్‌రెడ్డి, జె.మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను సంపాదించిన దానిలో కొంత సమాజసేవకు వినియోగిస్తే వారి జీవితం సార్థకమవుతుందని అన్నారు. సమాజసేవే పరమార్థంగా భావించే వారిలో నరేష్ దంపతులు ఒకరని అన్నారు. నరేష్ దంపతులను ఆదర్శంగా తీసుకొని సమాజసేవకు ప్రతిఒక్కరు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. హుబ్లిలో ఉంటున్న నరేష్ రేణుక దంపతులను గ్రామస్థులు సోమవారం శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో ఉపసర్పంచ్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ రవి, వెంకటయ్య, గుండప్ప, రాములు, సంగమేశ్వర్, అంజి, శీను తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ అరవింద్

**యాలాల, నవంబర్ 28 ప్రభాతవార్త :** కాగ్నా,కాక్రవేణి నదుల్లోంచి అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని యాలాల ఎస్ఐ,అరవింద్ హెచ్చరించారు.ఆదివారం అర్ధరాత్రి బెన్నూరు, విశ్వనాథ్‌పూర్ గ్రామాల శివారులోని కాగ్నా నది నుంచి ట్రాక్టర్లతో అక్రమం గా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేష షన్‌కు తరలించారు.ఇటీవల కాగ్నా,కాక్రవేణి నదుల్లోంచి అక్రమార్కులు విచ్చ లవిడిగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో రాత్రి వేళల్లో పోలీసులు గట్టి నిఘా పెట్టడంతో రెండు ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అదుపులోకి తీసుకొన్న ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ.తెలిపారు.

## శాసన మండలి చట్టసభకు ప్రశ్నించే గళాన్ని అందించాలి

**కొడంగల్,నవంబర్ 28ప్రభాతవార్త**

శాసన మండలి చట్టసభలకు ప్రశ్నించే గళాన్ని అందించాలని ఉమ్మడి ఉపాధ్యాయ సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థి బి.భుజంగరావు అన్నారు.జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ మండలాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక ఐబిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో గెలిచిన వారు ఉపాధ్యాయ,ఉద్యోగులకు బాసటగా నిలిచి సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా బానిసలుగా మారిపోయారని అన్నారు.ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలపై ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వానికి తొత్తులుగా మారారని ఆరోపించారు.ప్రభుత్వం తీసుకువచ్చిన 317 జీఓతో భార్యభర్తలైన ఉపాధ్యాయుల సమస్యలు తీరలేదన్నారు.సీపీఎస్ రద్దు చేయడం,ఓపీఎస్ పునరుద్దరణ జరుగలేదని పేర్కొన్నారు.ప్రతి నెల సకాలంలో ఉపాధ్యాయ,ఉద్యోగులకు వేతనాలు అందడం లేదని,హెల్త్‌కార్డులు ఉన్నా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదన్నారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించిన నిధులు నేటికి లేకపోవడంతో ఉపాధ్యాయులే స్వయంగా డబ్బులు పోగుచేసుకొని మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాల్సిన దుస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాడే వ్యక్తికి తమ మద్దుతు తెలుపాలని ఆయన కోరారు.సమావేశంలో ఎస్టీయూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వేణుగోపాల్,జిల్లా నాయకులు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో వ్యక్తి అదృశ్యం

**ఘట్‌కేసర్, నవంబర్ 28, ప్రభాతవార్త:** ఇంటి నుంచి పనికి వెళ్లిన ఒవ్యక్తి అదృ శ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేస ర్‌కు చెందిన పెండం గిరిష్‌బాబు (42) బోర్‌వెల్ వ్యాపారం చేస్తుండేవాడు. ఈనెల 26న ఉదయం 8:45 గంటలకు పని మీద నాగోల్‌కు వెళ్తున్నాని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆయన కుటుంబసభ్యులు అతని కోసం అంత టా వెతికినా ఆచూకి లభించలేదు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వ్యక్తి అదృశ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇ న్స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపారు.

# శిథిలావస్థలో శిలాఫలకం

## ఆరేళ్లు గడుస్తున్నా నిర్మాణానికి నోచుకొని షెడ్యూల్డ్ కుల సంఘ భవనం

**బెజ్జంకి, నవంబర్ 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం అట్టహాసంగా 2017 లో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి రూ.కోటి 10 లక్షలతో షెడ్యూల్ కుల సంఘ భవన నిర్మాణం, అరుంధతి కళ్యాణ మండప నిర్మాణానానికి శంకుస్థాపనచేశారు. ఆరేళ్ల గడుస్తున్నా నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో శిలాఫలకమే శిథిలావస్థకు చేరుకుంది. మండల వ్యాప్తంగా ఉన్న షెడ్యూల్ కులాలను సంఘటితం చేసి వారి కుటుంబాల్లో జరిగే వివాహ వేడుకలకు ఖర్చు తగ్గించి వారిని అదుకోవడమే ప్రధాన ఉద్దేశంగా అరుంధతి కళ్యాణమండప నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆదిలోనే అటంకాలతో అర్థాంతరం గా నిలిచిపోయింది. ఈ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొద్దిరోజులకే ఓ గుత్తేదారు నిర్మాణ పనులను ప్రారంభించి బెస్‌మెంట్ లెవల్ వరకు మాత్రమే నిర్మించి మధ్యలో పిల్లర్లుపోసి వదిలేశారు.


శిలాఫలకానికే పరిమితమైన షెడ్యూల్ కుల సంఘ భవన నిర్మాణం

ఇందుకు కారణం నిధులు మంజూరు కాకపోవడమా.. లేకా.. గుత్తేదారు నిర్లక్ష్యమా..అనే సందేహంలో మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. శంకుస్థాపన నుంచి నేటీ వరకు చుట్టూ బెస్‌మెంట్ మాత్రమే నిర్మించి వదిలేయడంతో ఇప్పుడు అ స్థలం పిచ్చి మొక్కలతో నిండుకొని నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత, అధికారులు నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామంలో మద్యపానం నిషేధించిన సర్పంచ్

**కోట్‌పల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో యువకులు, గత కొంత కాలంగా మద్యపానంకు అలాటు పడి విచ్చలవిడిగా జల్సా చేస్తున్నారని దీంతో గ్రామస్థులు సహకారం గ్రామ సర్పంచు గోడ్డలి మల్లయ్య సోమవారం నాడు గ్రామంలో గ్రామసభ పెట్టుకొని వార్డు సభ్యులతో గ్రామంలో మద్యం అమ్మ వద్దని తిర్మాణించారు. గ్రామంలో ఒకవేళ కిరాణం షాపులో మద్యం అమ్మితే తీవ్ర పరినామాలు ఉంటాయన్నారు. ఏ షాపులోనైనా మందు అమ్మి పట్టుబడితే రూ. 5000, వేలు రూపాయలు జరిమానా వేస్తామని గ్రామసభ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఇది గ్రామ ప్రజల బాగు కోసము ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామసభకు హజరైన స్థానిక ఎస్సై సత్యనారాయణ రాజుకు మద్యంపై తిర్మాణించిన మోమెరండం ఇవ్వడం జరిగిందని వారు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అంబదాసు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పార్టీకి కార్యకర్తలే మూల స్థంబాలు

**నందిగామ నవంబర్23,ప్రభాతవార్త :** విశ్వంలో మనతో పాటు జీవించే పశుపక్షాదులకు,చరాచర జీవులకు గుండే ఎలా సహాయ పడుతుందో అలాగే ఏ పార్టీ అయిన ఎదగడానికి ,బలోపేతం కావడానికి,విజయం దక్కడానికి కార్యకర్తలు మూల స్థంబాలని, వారి సేవలు వర్ణించలేనివని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రతి భూతుకు ఇద్దరి ఇంచార్జీ చొప్పున నియమించాలని హైకమాండ్ ఆదేశాల మేరకు సోమవారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి అధ్యక్షతన ముఖ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే తనయుడు కేశంపేట ఎంపిపి రవిందర్ యాదవ్,ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ విఠల్,చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్‌లు హాజరై మాట్లాడారు..ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి గడప గడపకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త లక్ష్యమని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయ దుందుబి మ్రోగించడం కోసం కార్యకర్తలు సైనికులా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లంకపోతుల రవి,కావలి మధు,పబ్బే శ్రీశైలం, ఎలికట్ట శివ,అశోక్,గ్రామ అధ్యక్షుడు రవి,యూత్ అధ్యక్షుడు నరేందర్, మంకాల యాదయ్య, శ్రీను, రాజు, జంగయ్య, గిరి, కొత్తూరు రాజు, ఖాలేద్, నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజ్ గోపాల్, శ్రీకాంత్, మధు, రంజిత్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు స్థలాలు వెంటనే కేటాయించాలి

**తలకొండపల్లి నవంబర్28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో 2000-2001 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన ఇండ్ల స్థలాలలను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. గతంలో 5 మరియు 6 సర్వే నంబర్ 287 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగింది ఆ భూమిలో ప్లాటింగ్ చేసి లబ్ధిదారు లకు ఇండ్లు కట్టుకునే అవకాశం ఇవ్వాలని లబ్ధిదారుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.గతంలో తలకొండపల్లి హనుమాన్ దేవాలయ కమిటీ ఎందరో పెద్దల సహకారంతో ఇట్టి భూమిని ఖరీదు చేసి హాస్పిటల్,మండల పరిషత్ కార్యాలయం ,మహిళా సమాఖ్య భవనం, కస్తూర్బా పాఠశాల ,తహసీల్దార్ కార్యాలయం ,పశువుల దవాఖాన ఇలా పలు కార్యాయాల నిర్మాణానికి మరియు గ్రామంలోని పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించడం కొరకు భూమిని ఖరీదు చేసి ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది.ఈ భూమిలో ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలు కూడా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది.కావున భూమిని పంచి లబ్ధిదారుకుల న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య,లక్ష్మణ్ నాయక్,ఎంపిటిసిలు హేమ రాజు,రమేష్,సోని లక్యా,ఉప సర్పంచ్ అనిల్,సింగిల్ విండో డైరెక్టర్లు శేఖర్,యాదయ్య,మాజీ డైరెక్టర్ పాండు,వార్డు మెంబర్లు ,నాయకులు మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్, ఆటో ఢీ.. 9 మందికి గాయాలు

**మెదక్, నవంబర్ 28, ప్రభాతవార్త:** వడ్లకుప్పను తప్పించబోయి ట్రాక్టర్ ఢీకొని 9 మందికి తీవ్ర గాయాలైన సంఘటన చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎఎస్ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాలు.... చిన్నశంకరంపేట మండలం శాలిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రామాయపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ శ్యాములు, చంద్రయ్య, భూపాల్, సావిత్రి, రామవ్వ, సృజన, భరత్, సజ్జి, మల్లవ్వలు కలిసి ఆటోలో ఉప్పులింగాపూర్‌లోని బంధువుల అంత్యక్రియలకు వెళ్లి తిరిగి గ్రామానికి వస్తున్నారు. ఈ క్రమంలో వీరు ప్రయాణిస్తున్న ఆటో జంగరాయి శివారులోని ఎల్లమ్మ దేవాలయం వద్దకు రాగానే గవ్వలపల్లి నుండి వెల్దుర్తి వైపునకు వెళ్తున్న ట్రాక్టర్ రోడ్డుపై పోసిన ధాన్యం కుప్పను తప్పించబోయి ఆటోను బలంగా ఢీ కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు అక్కడికి చెరుకొని ఆటోలో ఉన్న వారిని బయటకు తిసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎఎస్ఐ లక్ష్మణ్,పోలీసులు క్షతగాత్రులను అంబులెన్స్‌లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ పరారిలో ఉన్నాడని, అతని వివరాలు తెలియాల్సి ఉందని ఎఎస్ఐ తెలిపారు.



జోతీబాపూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి

**రామాయంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :** పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద కార్యక్రమాన్ని సోమవారం పోచమ్మల అశ్విని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్మా పూలే అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాతూరి రాజు, మానస్పొపేట మల్లేశం, పలు పార్టీల నాయకులు కిషన్, అల్లాడి వెంకట్, చింతల శేఖర్, వినయ్‌సాగర్, సురేష్ నాయక్, సారంగు లక్ష్మణ్, పుట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మెదక్‌లో...**



పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్28 ప్రభాతవార్త:** పీఆర్టీయూటీఎస్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే విద్యారంగానికి చేసిన సేవలను పీఆర్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రవి, మహేష్ కుమార్, మల్లారెడ్డి, జిల్లా బాధ్యులు సాయిలు, యాదవరెడ్డి, వెంకటేష, మెదక్ పట్టణ అధ్యక్షులు అజయ్ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేటలో...**



పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నర్సాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :** విద్యార్థులు మహాత్మా జ్యోతి రావుపూలే స్ఫూర్తితో చదువులోరాణించాలని మాజీ ప్రధానోపాధ్యాయులు, గజెటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుండం మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు విద్యనందించేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు బి. శేఖర్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**



జ్యోతిరావుపూలే నివాళులర్పిస్తున్న ఎంపీడీవో గణేష్‌రెడ్డి,అధికారులు

**మెదక్, నవంబర్ 28, ప్రభాతవార్త:** సమసమజ స్థాపనకు పరితపించిన మహానియుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎంపీడీవో గణేష్‌రెడ్డి అన్నారు. సోమవారం చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పిఆర్‌ఏఈ విజయ్‌కుమార్, సర్పంచి రాజిరెడ్డి, సిద్ధిరాంరెడ్డి, సూపరింటెండెంట్ అశోక్, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు మురళి, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు దీక్షను విజయవంతం చేయండి

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు**



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 28 ప్రభాతవార్త:** రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 30వ తేదీన మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రుణ మాఫీ చేస్తామని ప్రభుత్వం మాట తప్పడం వల్ల రైతులు బ్యాంకులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. అలాగే ధరణి పోర్టల్ ద్వారా రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పి పోయిందన్నారు. పోడు భూముల సమస్యలతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కావున రైతులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, మ్యాడం బాలకృష్ణ, గూడూరి ఆంజనేయులు, రాజలింగం, అవారి శేఖర్, హఫీజోద్దీన్, శ్యాంసుందర్, మహేందర్‌రెడ్డి, ప్రేమ్ కుమార్, అహ్మద్, ఇస్మాయిల్, సుఫీ, మన్సూర్, అమీరోద్దీన్, దేవిప్రసాద్, సల్మాన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

**మెదక్, నవంబర్ 28, ప్రభాతవార్త:** సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన చిన్నశంకరంపేట పట్టణ శివారులో సోమవారం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాలు.. పట్టణానికి చెందిన ముంద్రాతి యాదగిరి ఎమ్ఎస్ఎన్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తుంటారు. ఉదయం యాదగిరి సైకిల్‌పై పరిశ్రమకు వెళ్తుండగా మెదక్ నుండి చెగుంట వెళ్తున్న కారు ఢీకొంది. దీంతో అతడికి తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు అంబులెన్స్‌లో చెగుంట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### మెరుగైన వైద్య సదుపాయాలు అందించినప్పుడే

# ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం : ఎమ్మెల్యే

**మెదక్, నవంబర్ 28 (ప్రభాతవార్త):** మెరుగైన వైద్య సదుపాయాలు అందించినప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించిన వారమవుతామని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సీఎం కెసిఆర్ వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి కోట్లాది రూపాయలతో అధునాతన వైద్య పరికరాలు, మౌలిక వసతులు కల్పించడంతోపాటు వైద్య సిబ్బంది నియామకాలు చేపడుతున్నారని ఆమె చెప్పారు. సోమవారం స్థానిక మాతాశిశు సంరక్షణ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన టిఫా స్కానింగ్ (టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫీటల్ అనోమలీస్) యంత్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భంలో ఉన్న మహిళలో 18 నుండి 21 వారాల మధ్య పిండం ఎదుగుదల, లోపాలను పరీక్షించటానికి ఈ స్కానింగ్ యంత్రం ఎంతో దోహదపడుతుందన్నారు. గర్భంలో ఉన్న శిశువు అవయవాలు ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకుని లోపాలుంటే తల్లిదండ్రుల అనుమతితో గర్భస్రావం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో మూడు వేల రూపాయల వ్యయం అయ్యే టిఫా స్కానింగ్‌ను మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఉచితంగా చేస్తారని, గర్భిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రి ప్రారంభించిన అతి కొద్ది కాలంలోనే 374 సాధారణ ప్రసవాలు నిర్వహించడం పట్ల వైద్యులను, సిబ్బందిని ఆమె అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్ది అత్యున్నత స్థాయిలో అన్ని రకాల వైద్య సేవలను ఉచితంగా అందిస్తుండగా, పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఫీజులు కట్టి అప్పుల పాలుకావద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లాకు టిఫా స్కానింగ్ మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌తోపాటు మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డాక్టర్ శివదయాళ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ కౌన్సిలర్ ఆర్కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



టిఫా స్కానింగ్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

**శిక్షణ పొంది ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ల పంపిణీ**

స్థానిక బాలికల పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో వివిధ వృత్తులలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన 81 మందికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్‌లో బాలిక తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్న అధికారులు

## బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు

**మెదక్, నవంబర్ 28, ప్రభాతవార్త:** బాల్యవివాహాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని సిడబ్ల్యూసి కో-ఆర్డినేటర్ నాగరాజు, మధుకర్, ఎఎస్ఐ లక్ష్మణ్‌లు తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేట మండల పరిధి ఎస్ కొండాపూర్ గ్రామంలో మైనర్ బాలికకు వివాహం జరుగుతుందని విశ్వసనియ సమాచారంతో చిన్నశంకరంపేట మండల అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీశైలతో కలిసి కళ్యాణ మండపానికి చేరుకోని వివాహాన్ని అడ్డుకున్నారు. బాలిక తల్లితండ్రులకు కౌన్సిలింగ్ అందించి, బాలికను బాలరక్షక్ వాహనంలో జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రానికి తరలించినట్లు వారు పేర్కొన్నారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు జరిపించాలని అన్నారు. బాల్య వివాహాల ద్వారా అనారోగ్య సమస్యలు వస్తాయని, చట్టరిత్యా నేరమని అన్నారు. బాల్య వివాహాలు చేపడితే ప్రభుత్వ పథకాలకు అనర్హులని అన్నారు. అంగన్‌వాడీ టిచర్ శారద, లక్ష్మీ, ఆశా వర్కర్ ఎసుమణిలు ఉన్నారు.

## గ్రామాల్లో బెల్ట్ షాప్‌లను నిర్మూలించాలి

**మెదక్, నవంబర్ 28 ప్రభాతవార్త:** టీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల నేడు ప్రతి గ్రామంలో 5-10 బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తున్నటువంటి పరిస్థితి ఉందని, బెల్ట్‌షాప్‌ల వల్ల యువకులు, పేద రైతులు, నిరుపేదలు మద్యానికి బానిసలై తమ ప్రాణాలను సైతం లెక్కచేయడం లేదని, కావున ఎక్సైజ్ సూపరింటిండెంట్ చొరవ తీసుకొని గ్రామాల్లో బెల్ట్ షాప్‌లను నిర్మూలించాలని కోరుతూ సోమవారం బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. గత నెల పాతూర్ గ్రామంలో ఒకే నెలలో నలుగురు యువకులు మద్యానికి బానిసలై ఆత్మహత్య చేసుకున్నారని, దీనిపై ఎక్సైజ్ సూపరింటిండెంట్‌కు వివరించి బెల్ట్ షాప్‌ల నిర్మూలను చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**-హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, నవంబరు 28,ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, వార్డు ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు స్వచ్ఛ సర్వేక్షణ్ 2023పై అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ఆఫీసర్లు ప్రత్యేకంగా పట్టణ పరిశుభ్రతకు కృషి చేయాలన్నారు. ప్రతీ రోజు ఉదయం తడి,పొడి చెత్తలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అంతే కాకుండా హానికరమైన చెత్తను వేరు చేసే విధానాన్ని ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే సిటిజన్ ఫీడ్ బ్యాక్,సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసుకోవడం వంటి వివరాలపై సైతం అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య,శానిటరీ ఇన్స్‌పెక్టర్ నాగరాజు,వార్డు ఆఫీసర్లు,మెప్మ ఆర్పీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత

## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**-పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు**

**శివ్వంపేట, నవంబర్ 28 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామంలో సోమవారం శ్రీఅయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పడిపూజ కార్యక్రమాన్ని సర్పంచి ఏనుగు సుధాకర్‌రెడ్డి మాలాధారణ చేసిన సందర్భంగా ఆయన నివాసంలో జరిపించారు. మొదటగా గణపతి పూజ, సుబ్రమణ్య స్వామి పూజ, తదుపరి అయ్యప్పస్వామి పంచామృతాలతో అభిషేకం, పసుపు కుంకుమ, వివిధ రకాల పండ్లతో అభిషేకం అనంతరం పడి పాటతో 18 మెట్లతో ఉన్న పడిని సుధాకర్‌రెడ్డి కత్తి స్వామి ముట్టించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంగళ హారతులతో మంత్ర పుష్పాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాగా చెన్నాపూర్ భజన మండలి గురు స్వాములు బోళ్ల భిక్షపతి, నర్సారెడ్డి, బోళ్ల ఆంజనేయులు తదితరులు భజన కీర్తనలు ఆలపించారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఇసుగారి మల్లేష్, సామల అంజిరెడ్డి, డాక్టర్ సాయి, సుధీర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, కె. సత్యనారాయణగౌడ్, భక్తులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

వెల్దుర్తి, నవంబర్28 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీనివాస్ గుప్త స్వగృహంలో సోమవారం అయ్యప్ప స్వాములు పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మెట్లను తయారు చేసి మెట్టుమెట్టును పూలు, పండ్లు, దీపాలు, కుంకుమ పసుపులతో అలంకరించడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరిసర ప్రాంత అయ్యప్ప మాలాధారణ భక్తులు అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వాముల ఆటపాటలతో ఆ ప్రాంతం అయ్యప్ప స్వామి నామ స్మరణతో మారుమ్రోగింది. అశోక్‌గౌడ్ స్వామి, మల్లేశం స్వామి, సాయిబాబా స్వాములతో పాటు పలువురు స్వాములు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా శ్రీమహా మైసమ్మ దేవాలయం వార్షికోత్సవ పూజలు

**సిద్దిపేట రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త:** సిద్దిపేట పట్టణంలోని ప్రశాంత్ నగర్‌లోగల శ్రీమహా మైసమ్మ దేవాలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి అభిషేకం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, అంకురోహణవంటి పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అలయ కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లు చేశారు. వార్షికోత్సవ పూజలో భాగంగా భక్తులు ప్రత్యేక పూజల కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, నవంబరు 28 (ప్రభాతవార్త):** పేద ముదిరాజ్ కుటుంబాలకు అండగా ఉంటామని టిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్ అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కోరె కొమురయ్య మృతిచెందగా విషయం తెలుసుకున్న మేకల కనకయ్యముదిరాజ్ సోమవారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆయనతోపాటు నాయకులు బొమ్మ యాదగిరి, కనకయ్య, భాస్కర్, రాజు, కనకయ్య, మహేష్, అశోక్ ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సహాయం

**మర్కుక్, నవంబరు 28 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాముల పర్తి గ్రామానికి చెందిన కోరె కొమురయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ సోమవారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఆయనతో పాటు నాయకులు చెక్కిలి రాములు, ఉప్పరి యాదగిరి, బొమ్మ యాదగిరి, బొమ్మ కనకయ్య, బీరయ్య, లచ్చయ్య, అశోక్, కొమురయ్య, పులిగోరి కృష్ణ, కనకరాజు, ప్రభాకర్‌లు ఉన్నారు.



శివ్వంపేటలో వార్డుల్లో పర్యటిస్తున్న జెడ్పీటీసీ మహేష్‌గుప్త

## శివ్వంపేట మండలంలో జెడ్పీటీసీ మహేష్‌గుప్త పర్యటన

**శివ్వంపేట, నవంబర్ 28 ప్రభాతవార్త:** మండలంలో స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త సోమవారం విస్తృతంగా పర్యటించారు. వివిధ గ్రామాల్లోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైనా తమ దృష్టికి తీసుకురావాలని ఆయా గ్రామాల స్థానికులను కోరారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాల్లో సమస్యలు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని 4, 5వ వార్డుల్లో పర్యటించిన మహేష్‌గుప్త సీసీ రోడ్డు పనులను పరిశీలించి ఎమ్మెల్యే సహకారంతో త్వరలో పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పూర్తయిన సీసీ రోడ్లపైన వడ్ల కుప్పల ఆరబోసిన రైతులకు పలు సూచనలు అందిస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. వివిధ గ్రామాల్లోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు ఉన్నాయా అంటూ పలకరించడం జరిగింది. అందరం కలిసి మండలాన్ని మరింత అభివృద్ధి కోసం కృషి చేసినప్పుడే గుర్తించి వస్తుందని మహేష్‌గుప్త అభిప్రాయపడ్డారు. త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం చాలా గ్రామాల్లో తాను దగ్గరుండి తన స్వంత డబ్బులతో బోర్లు వేయించానని ఆయన గుర్తు చేశారు. ఏ గ్రామంలోనైనా పేదలకు ఆపద వచ్చినా తప్పకుండా ఆదుకుంటానని ఆయన అన్నారు.

## అదనపు జిల్లా కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్



అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్‌ను కలిసిన నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్

**నర్సాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త:** నూతనంగా నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకట్‌గోపాల్ సోమవారం అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు బొకెను అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని, అభివృద్ధి పనుల విషయంలో ముందుండాలని వెంకటగోపాల్‌కు ఆమె సూచించారు. ఈ సందర్భంగా నర్సాపూర్‌లో జరిగే అభివృద్ధి పనులపై వారు చర్చించడం జరిగింది.

## పురుగుల అన్నం మాకొద్దు..అక్షయ పాత్ర ఫుడ్ ది బెస్ట్



తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**కొల్చారం, నవంబర్ 28 ప్రభాతవార్త :** పురుగుల అన్నం పిల్లలు తిని అనారోగ్యానికి గురవుతున్నారని, నాణ్యమైన అక్షయ పాత్ర భోజనం కావాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సోమవారం కొల్చారం మండలం ఎనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. తీర్మాన పత్రాన్ని సర్పంచితో పాటు ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. సమావేశానికి ఎంపీపీ మంజుల కాశీనాథ్‌తో పాటు సర్పంచి దామన్నగారి వీరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో వంటకాలు చేస్తున్నా మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తుందని సమావేశంలో చర్చించారు. దీంతో విద్యార్థులు అనారోగ్యానిక గురయ్యే అవకాశం ఉందని సర్పంచి వీరారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటరాజుతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు ఆరోపించారు. పాఠశాలలో ఇక నుంచి మధ్యాహ్న భోజన వంటకాలు నిలిపివేయాలని, అలాగే అక్షయ పాత్రకు మధ్యాహ్న భోజన బాధ్యతలు అప్పగించాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా సర్పంచి వీరారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటరాజ్‌లు మాట్లాడుతూ అక్షయ పాత్ర ద్వారా నాణ్యమైన వంటకాలు చేసి పాఠశాలలకు సరఫరా చేస్తారని, అక్షయ పాత్రకు మధ్యాహ్న భోజన బాధ్యతలు అప్పగించాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేసినట్లు తెలిపారు. అలాగే అక్షయ పాత్ర మధ్యాహ్న భోజన బాధ్యతలు స్వీకరించే వరకు విద్యార్థులకు తమ ఇండ్ల నుండే మధ్యాహ్న భోజనాన్ని టిఫిక్ కారేజీల్లో పంపిస్తామని తల్లిదండ్రులు ఒప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ బాలమణి, శంకర్, పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రంగంపేటను మండల కేంద్రంగా ప్రకటించాలంటూ పాదయాత్ర

**కొల్చారం, నవంబర్28 ప్రభాతవార్త:**

రంగంపేటను మండల కేంద్రంగా ప్రకటించాలంటూ సంగాయిపేటలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఉదయం 10.00 గంటలకు పాదయాత్ర మొదలవుతుం దని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పురె ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగంపేట పరిసర ప్రాంతాల చుట్టూ రంగం పేట, పైతర, ఎనగండ్ల, తుక్కాపూర్, కోనాపూర్, మందాపూర్ గ్రామాల్లో పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు.అంబేద్కర్ వాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఓసీలు, పార్టీలకు, కులాలకు, మాతాలకు అతీతంగా శాంతియుతంగా ఈ పాదయాత్ర కొనసాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అన్నివార్డుల్లోని ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

### మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 28, ప్రభాతవార్త :**

రామాయంపేట మున్సిపాలిటీలో చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గం చేపట్టిన ప్రతి సోమవారం-ఒక వార్డు పర్యటన కార్యక్రమం ఐదవ సోమవారం కూడా కొనసాగింది. పాలకవర్గం అంతా కలిసి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడినుండి 9వ వార్డులో పర్యటించి వార్డు ప్రజలనుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను అధికారులు నోట్‌చేసుకుంటూ, అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చైర్మెన్ జితేందర్‌గౌడ్ తెలిపారు. వార్డు పరిధిలో ప్రతి వీధి తిరుగుతూ ప్రజల సమస్యలను స్వీకరించారు. ప్రతి సోమవారం చేపట్టిన ఈకార్యక్రమం ద్వారా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పూర్తి స్థాయిలో తీరుస్తామని, సమస్యల స్వీకరణ పూర్తిచేసిన తర్వాత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చైర్మెన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలో పనితీరు మెరుగుపరుచుటకు గాను సత్వర చర్యలు చేపడతామన్నారు. మున్సిపాలిటీకి మంజూరు కాబడిన నిధులను బట్టి ఏసమస్య అత్యవసరమో, ఏసమస్య తర్వాత చేయాలో పాలకవర్గం అందరి సమక్షంలోనే చర్చించి, నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అధికారుల సలహాలతో ఒక క్రమ పద్దతిలో సమస్యలన్నింటిని పూర్తిచేస్తామన్నారు. అందుకు అన్ని వార్డుల కౌన్సిలర్‌లతో పాటు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, కమిషనర్ బి.యాదగిరి, 9వ వార్డు కౌన్సిలర్ దేవుని జయ రాజుతోపాటు కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, దేమె యాదగిరి, గజవాడ నాగరాజు, చిలుక గంగాధర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ సాయిరాంరెడ్డి, నాయకులు పుట్టి యాదగిరి, దేవుని రాజు,చింతల యాదగిరి, మల్యాల కిషన్, చంద్రపు కొండల్‌రెడ్డి, పోచమ్మల ఐలయ్య, తో పాటు మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్‌లు, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో పాటు వార్డు ప్రజలు, పలువురు పాల్గొన్నారు.



ప్రజలనుండి సమస్యల వినతులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మెన్ జితేందర్‌గౌడ్

## వివాహిత అదృశ్యం

**మెదక్, నవంబర్ 28, ప్రభాతవార్త:** కూలీపనులకు వెళ్లిన వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన చిన్నశంకరంపేట పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. ఎఎస్ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాలు.... పట్టణ కేంద్రానికి చెందిన మారయ్య, లక్ష్మిలు దంపతులు కూలిపనులు చేసుకుంటూ జీవిస్తున్నారు.విరికి ముగ్గురు కుమారులు ఉన్నారు. శుక్రవారం రాత్రి భార్యభర్తల నడుమ సంసారం విషయంలో గోడవలు జరుగాయి. నిత్యం పనికి వెళ్లే లక్ష్మి శనివారం ఉదయం కూలిపనులకు వెళ్తున్న అని ఇంట్లో చెప్పి వెళ్లి అర్ధరాత్రి అయిన ఇంటికి తిరిగి రాలేదు. దీంతో మారయ్య బందువుల ఇండ్లలో, చుట్టు ప్రక్కల వెతికినా లక్ష్మి ఆచూకీ లభించలేదు. భర్త మారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **DONKENA ACHITH S/o DONKENA SHEKAR,** aged about 19 years, Occ: Pvt Employee, R/o H.No.7-6, Andugulapalle Village, Yeldurthy Mandal, Medak District., has approached the Shriram City Union Finance Ltd., Medchal Branch, Hyderabad., by put his documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **DONKENA ACHITH S/o DONKENA SHEKAR,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Place on Dismantle House No.4-11, admeasuring the area of 172.67 Sq.Yds, Situated at Andugulapally Village, Yeldurthy Mandal, Medak District., and bounded by: North: House of Donkena Susheela, South: Open Place of Donkena Shekar, East: C.C.Road, West: House of Donkena Anjaiah.

**Sd/- R. VENKATESHWAR RAO**
**Advocate**
# 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad-72.
Cell: **9391093566, 8519985749.**

## గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

**కంది, నవంబరు 28, ప్రభాతవార్త:** గుర్తు తెలియని యువకుడి శవాన్ని స్థానికులు పోతిరెడ్డిపల్లి శిల్పవెంచర్‌లో ఆదివారం రాత్రి గుర్తించారు. ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి వెంచర్‌లో శవాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు 30 నుంచి 35 సంవత్సరాల వయసులో ఉంటాడన్నారు. మృతుడు తెలుపు రంగు ఫుల్ షర్ట్, జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడన్నారు. బ్రౌన్ కలర్ బెల్టు, బ్రౌన్ కలర్ చెప్పులు ధరించినట్లు గుర్తించామన్నారు. శవాన్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించి శవాన్ని మార్చురీలో భద్రపర్చినట్లు ఎస్ఐ వివరించారు. మృతదేహాన్ని గుర్తించిన వ్యక్తులు సంగారెడ్డి రూరల్ పోలీసుఠాణాకు 8712656746, 7901148908కు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.

## జాగ్రత్తలు పాటిస్తూ జీవనం సాగించాలి

**-కళాశాల విద్యార్థులకు ఎస్ఐ వినయ్‌కుమార్ సూచన**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వినయ్‌కుమార్

**న్యాల్‌కల్, నవంబరు 28, ప్రభాతవార్త:** జాగ్రత్తలు పాటిస్తూ జీవనాన్ని సాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని హద్నూర్ ఎస్ఐ వినయ్ కుమార్ సూచించారు. సోమవారం మండలంలోని హద్నూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్‌నేరాలు, మోటారు వాహనాల చట్టాలపై ఎస్ఐ పలు సూచనలు చేశారు. విద్యార్థులు తమ ఫోన్‌లలో పరిచయం లేని వారి మెసేజ్‌లకు, వాటప్‌లకు స్పందించరాదన్నారు. తమ వివరాలను ఎట్టి పరిస్థితిలోనే ఫోన్‌లో తెలుపరాదని, ఓటిపిలు ఇతరులతో పంచుకో రాదన్నారు. వాహనాలపై ప్రయాణించే వారు పాటించాల్సిన పద్దతులపై వివరించారు. విద్యార్థులు లేవనెత్తిన పలు సమస్యలకు ఎస్ఐ నివృతి చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,లెక్చరర్లు, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సైకిల్‌లు

**-మాజీ జడ్పీటిసి కొలన్ బాల్‌రెడ్డి**



పేద విద్యార్థులకు సైకిలు అందచేస్తున్న కొలన్ బాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, నవంబరు 28, ప్రభాతవార్త:** రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అర్జిస్తున్న 5మంది పేద విద్యార్థులకు సైకిల్‌లు పంపిణి చేశారు. తల్లిదండ్రులు లేని, నిరుపేద విద్యార్థులైన డి మౌనిక, ఎం నాగ దుర్గ, ఎన్ కల్పన, సి వైశాలి, అప్పనా త్రిపాఠిలకు మాజీ జడ్పీటిసి సభ్యులు కొలన్‌బాల్‌రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగీలాల్ సమక్షంలో విద్యార్థులకు సైకిల్‌లు అందచేశారు. సైకిల్‌లు అందుకున్న విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గా భవాని ఆలయ నూతన కమిటి



దుర్గా భవాని ఆలయ నూతన కమిటి దృశ్యం

**పుల్కల్, నవంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని పోచారం గ్రామంలో కొలువున్న దుర్గా భవాని మాతాలయ నూతన కమిటిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కళాలి కిషన్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బొబ్బిలిగామ సాహెబ్, కుమ్మరి పండి, మున్నూరు అనంతి లక్ష్మి, నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సంగార మదన్మోహన్, మంగలి దస్తగిరి, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా మున్నూర్ మల్లేశం, మాణిక్యం, ఆంజనేయులు, కుమ్మరి మోహన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని నూతన కమిటి బాధ్యులు ప్రమాణం చేశారు.

## పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు




విద్యార్థులకు పుస్తకాలను అందచేస్తున్న న్యాయమూర్తి దృశ్యం

**సంగారెడ్డి టౌన్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాజ్యాంగ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో సోమవారం పాఠశాల విద్యార్థులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిదర్‌రెడ్డి సూచనలతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జె హన్మంత్‌రావు న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలన్నారు. తమ ప్రాథమిక విధులు, హక్కుల గురించి తెలుసుకుని పాటించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజీతా లీలా, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### హెయిర్ రీగ్రోత్ థెరఫీ కోసం యూఎస్ఏ పేటెంటెండ్ క్యుఆర్

ఆండ్రోజెనిక్ అలోపెసియాగా పరిచయమైన మహిళలు, పురుషుల్లో జుట్టురాలడమనే సమస్య ఇప్పటికీ ఎంతో మందికి ఆందోళకరమైన అంశం. మరీ ముఖ్యంగా 25 సంవత్సరాలకు పైబడిన వారిలో ఇది అతి ప్రధాన సమస్యగా పరిగణించబడుతుంది. నాన్ సర్జికల్ హెయిర్ రీగ్రోత్ చికిత్సలైనటువంటి ఓవర్ ద కౌంటర్ టాపికల్ మినోక్సిడిల్,ప్రిస్క్రిప్షన్ ఓరల్ ఫినాస్టెరైడ్ ప్లాటెలెట్ రిచ్ ప్లాస్మా ఇంజెక్షన్లు, లైట్ లేజర్ థెరపీ చికిత్సలు జుట్లురాలు సమస్యలకు ఉపశమనం అందిస్తుంటాయి.



సిర్గాపూర్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసిన సంజీవరావు తదితరులు



పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



జ్యోతిబాపులే వర్ధంతి జరుపుకుంటున్న దృశ్యం



జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

# జ్యోతిరావు పూలే సేవలు మరువలేము

### సిర్గాపూర్‌లో..

**సిర్గాపూర్, నవంబర్ 28 ప్రభాతవార్త:** జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సిర్గాపూర్ మండల తెరాస పార్టీ అధ్యక్షులు సంజీవరావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అరిపించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో సేవ చేశారని ఆయన కొనియాడారు. తన భార్య సావిత్రి బాయి బాయిని కూడా చదివించగా ఆమె భారత దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలుగా పని చేసింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవపాటిల్, మండల ఎస్సీ సెల్ మండల కార్యదర్శి నర్సింలు, సిర్గాపూర్ మండల సోషల్ మిడియా అధ్యక్షులు రమేష్, ఎంపీటీసీ శాంతాబాయి, దూమ్యానాయక్,నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రవి, జి.నర్సింలు,వార్డు మెంబర్ రమేష్, అంజాగౌడ్, వినయ్, యాదగిరి, నాగరాజు, వివిధసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జోగిపేట పిజి కళాశాలలో..

**జోగిపేట, నవంబర్ 28, ప్రభాతార్త:** జోగిపేట ప్రభుత్వ పిజి కళాశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని సోమవారంనాడు ఘణంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలువేసి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీన్‌కుమార్ యాట మాట్లాడుతూ సమాజంలో అణచివేతకు విముక్తి కేవలం విద్యద్వారానే సాధ్యమని, అందరికీ విద్య నందించాలనే కృతనిశ్చయంతో పనిచేచేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు సుబ్రమ్మణ్యం, సిద్దప్ప, అంజయ్యలతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

### నాగల్‌గిద్దలో..

**నాగల్‌గిద్ద, నవంబరు 28, ప్రభాతవార్త:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి బాపులే 132వ వర్ధంతిని పురష్కరించుకుని సోమవారం నివాళులు అర్పించారు. మండలంలోని మోర్గి గ్రామంలోని తెంగాణ మోడల్ పాఠశాలలో బాపులే చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కెవిపిఎస్ ఆధ్వర్యంలో...

మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో జ్యోతిబాపులే 132వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. జ్యోతి బాపులే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సమాజ సంక్షేమానికి జ్యోతి బాపులే చేసిన సేవలను సందర్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, వ్యవసాయ శాఖ అధికారి మైపాల్‌రెడ్డి, కృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, గౌతమ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** సామాజిక అసమానతలను తొలగించిన మహాత్మా జ్యోతిరావు పూలేకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సోమవారం నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే 132వ వర్ధంతిని పురష్కరించుకుని పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో జ్యోతిబాపులే చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. సమాజిక వర్గాల అభ్యున్నతికి జ్యోతి బాపులే చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, కోహీర్ మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ సభ్యులు బంటు రామకృష్ణ, ప్రేమ్ రాజ్, రాజ నర్సింహా, ఉపేందర్, లవన్, రవి తదితరులు పాల్గొన్నారు.

### కంగ్టిలో..

**కంగ్టి,నవంబర్ 28, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావు పూలేవర్ధంతిని పురస్కరించుకొని కంగ్టి మండల కేంద్రంలో కెవిపిఎస్ అధ్వర్యంలో ఆయన వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతిని సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కెవిపిఎస్ కంగ్టి మండల అధ్యక్ష కార్యదర్శులు రాహుల్, దాస్ లు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే అనేక సామాజిక ఇబ్బందులను ఎదుర్కొని సాంఘీక దురాచారా లకు వ్యతిరేకంగా కుల కట్టుబాట్లను రూపుమాపేందుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు రాహుల్, ప్రధాన కార్యదర్శి దాసు, నాయకులు సుమంత్, శివరాజ్, విఠల్, సుధాకర్, సీమోన్, పవన్, సచిన్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురష్కరించుకుని సోమవారం సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని తన కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చిర్లిపురం మాధవరెడ్డి, వేణు, వకీల్ చౌహాన్, ముదిగొండ శ్రీను, గడ్డం విశాల్, భూమన్, స్లీవెన్సన్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పిస్తున్న ఢిల్లీ వసంత్



కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

## బాధితులకు లక్ష రూపాయల పరిహారం చెల్లించాలి

**సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి రాజేశ్వర్‌రావుదేశ్‌పాండే**

**సదాశివపేట, నవంబర్ 28, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలో హైటెక్ నుండి బిర్యాని హోటల్ యజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని బాదితులకు లక్ష రూపాయల పరిహారం చెల్లించాలని సంగారెడ్డి అసెంబ్లి ఇంచార్జి రాజేశ్వర్‌రావుదేశ్‌పాండే అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వారిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు ఒడెల మాణిక్‌రావు, సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, కౌన్సిలర్ కాసిని వాసు, బిజెపి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సతీష్, సంతోష్, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు రవి, బిజెపి నాయకులు తదితర్రులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్‌గా ఊడెం కృష్ణారెడ్డి



కృష్ణారెడ్డికి నియామకపత్రం అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, నవంబరు 28 (ప్రభాతవార్త):** గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్‌గా గజ్వేల్ పట్టణానికి చెందిన ఊడెం కృష్ణారెడ్డిని నియమించారు. సోమవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతులమీదుగా నియామకపత్రం అందుకున్నారు. అలాగే డైరెక్టర్లుగా బెజుగామకు చెందిన సిహెచ్.మధుసూదన్‌రెడ్డి, కొడకండ్లకు చెందిన కర్ణాల వెంకటేషం, శ్రీగిరిపల్లికి చెందిన గిర్క బాలస్వామి, అనంతరావుపల్లికి చెందిన దానమైన రామస్వామి, కోమటిబండకు చెందిన షేక్ భాస్కర్, గిరిపల్లికి చెందిన బండారు యాదగిరి, అనంతరావుపల్లికి చెందిన మల్కనగారి రజినికాంత్, ప్రజ్ఞాపూర్‌కు చెందిన ఎల వెంకటేశం, గజ్వేల్‌కు చెందిన కూరాకుల సాయిబాబా, ఎండి.హతిక్, టి.హన్మంతరెడ్డి, మంగోలుకు చెందిన లగిశెట్టి కనకయ్య, కొండపాకకు చెందిన దొంతమైన కనకయ్య, ఆరుట్ల కనకరాజు, కుకునూర్‌పల్లికి చెందిన బాలశంకర్‌గౌడ్, తిమ్మారెడ్డిపల్లికి చెందిన సున్నం భాస్కర్, బందారంకు చెందిన చెప్యాల చిరంజీవి, కమ్మంపల్లికి చెందిన మంతూరి రాములు, రాయపోల్‌కు చెందిన మురళిగౌడ్, తిమ్మక్కపల్లికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి, బేగంపేటకు చెందిన శంకరమ్మ, వీరనగర్‌కు చెందిన ఉప్పరి ప్రశాంతిలను నియమించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తనదైన పాత్ర పోషించినందుకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, మంత్రి హరీశ్‌రావులు గుర్తించి తనకు సముచిత స్థానం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ రైతాంగం ఆర్థికంగా ముందుందన్నారు. రైతుల కోసం సిఎం కెసిఆర్ 24 గంటల ఉచిత కరెంటు, రైతుబందు, రైతుబీమా లాంటి కార్యక్రమాలను ఎన్నో చేశారన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో రైతులు అప్పు తీసుకునే స్థాయి నుంచి అప్పు ఇచ్చే స్థాయికి ఎదిగారని, దీనికి కారణం సిఎం కెసిఆర్ అన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టులు నిర్మించి సిద్దిపేట జిల్లాతో పాటు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నియామకానికి సహకరించిన ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆనెగుంటలో రెవెన్యూ సదస్సు

**జహీరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని ఆనెగుంటలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ జె స్వామి మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు తమ భూ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. ఆనెగుంటలో నిర్వహించిన సదస్సులో రెండు విరాసతులను, రెండు నాన్ డిఎస్ నుంచి డిఎస్‌లోతో పాటు పట్టా పాసు పుస్తకాలలో తప్పుగా అచ్చువేయబడని వాటిని సరి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తట్టు నారాయణ యాదవ్, మండల కో-ఆప్షన్ సభ్యులు మైనోద్దిన్, వార్డు సభ్యులు వెంకట్, రాజు, అశోక్, గ్రామస్థులు శేరి రాములు, మహేష్, కృష్ణ, కిష్టయ్య, సుభాష్, శ్రీనివాస్, సురేష్, డీలర్ నారాయణ పాల్గొన్నారు.

## దొంగతనం కేసును ఛేదించిన దుబ్బాక పోలీసులు

**దుబ్బాక, నవంబర్ 28, ప్రభాత వార్త:** దుబ్బాక పట్టణంలో 14వ వార్డులోని శనివారం అర్ధరాత్రి తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో చోరీ చేసిన దొంగను సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు దుబ్బాక ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శనివారం దుబ్బాక పట్టణంలో 14వ వార్డులోని తాళాలు వేసి ఉన్న రెండు ఇండ్ల తాళాలు అర్ధరాత్రి పగలగొట్టి చోరీలు జరిపాడని తెలిపారు. చోరీ జరిగిన నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దొంగ కోసం తీవ్రంగా గాలించారు. ఈ క్రమంలో అక్కడ ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా దుబ్బాక పట్టణానికి చెందిన మహమ్మద్ రఫీక్ అనే పాత నేరస్తుడు ఈ రెండిళ్లలో చోరీ చేసినట్టు నిర్ధారించారు. సోమవారం ఉదయం మల్లాయిపల్లికి వెళ్లే రహదారిలో ఉన్న నిందితుడి పొలం వద్దే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా రెండిళ్ళలో దొంగతనం తానే చేసినట్లు మహమ్మద్ రఫీక్ అంగీకరించాడు. అనంతరం నిందితున్ని రిమాండ్‌కి తరలించామని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## గుడ్‌పల్లి చౌరస్తాలో సిసి కెమెరాల ఏర్పాటు

**డిఎస్‌పి వి రఘు**



సిసి కెమెరాలు ప్రారంభిస్తున్న దృశ్యం

**జహీరాబాద్ (మొగుడంపల్లి), నవంబరు 28, ప్రభాతవార్త:** సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గే అశకాశాలతో పాటు త్వరిత గతిన ఛేధించే అవకాశాలు ఉంటాయని జహీరాబాద్ డిఎస్‌పి వి రఘు అన్నారు. సోమవారం మొగుడంపల్లి మండలంలోని గుడ్‌పల్లి చౌరస్తాలో హైద్రాబాద్ నివాసి అబ్రార్ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డిఎస్‌పి ప్రారంభించారు. సీసీ కెమెరాలతో కలిగే ప్రయోజనాలపై డిఎస్‌పి వివరిస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ తోట భూపతి, చిరాగ్‌పల్లి ఎస్ఐ కాశీనాథ్, గుడ్‌పల్లి సర్పంచ్ రంగమ్మ, గ్రామస్థులు సుదర్శన్, సుదర్శన్‌రెడ్డి, ముత్యంరెడ్డి, అనీల్, నిజాం తదితరులు పాల్గొని డిఎస్‌పి, సిఐ,ఎస్ఐలను ఘనంగా సన్మానించారు.

## భూ సమస్యలు లేని గ్రామంగా నర్సాపూర్

**-తహసీల్దార్ శ్రీనివాస్**

**ఝరాసంగం, నవంబరు 28, ప్రభాతవార్త:** భూ సమస్యలు లేని గ్రామంలో నర్సాపూర్‌ను తీర్చిదిద్దుతామని తహసీల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలోని పంచాయితీ ఆవరణలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో భూసమస్యలు ఉంటే అక్కడికి అక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రామారవు, సర్వేయర్ లాల్ సింగ్, గ్రామ సర్పంచ్ శశిరేఖ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బసంతిని పరామర్శించిన నాయకులు

**న్యాల్‌కల్, నవంబరు 28, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురై చికిత్సలు ఆందుకుని ఆరోగ్యంగా కోలుకుంటున్న మండల కేంద్రమైన న్యాల్‌కల్ గ్రామ నివాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసంతిని పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు. న్యాల్‌కల్ మాజీ సర్పంచ్ గిరీష్‌రావు జ్యోషితో కలిసి నరోత్తం బసంతి ఇంటికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలసుకున్నారు. ఆరోగ్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని నరోర త్తం బసంతికి బరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యండి యుసూఫ్, చెంగల్ జైపాల్, దేవదాస్ తదితరులు ఉన్నారు.

## ఆత్మహత్యాయత్నాకి పాల్పడిన వ్యక్తిని కాపాడిన బ్లూకోర్టు

**సంగారెడ్డి టౌన్, నవంబరు 28, ప్రభాతవార్త:** వ్యక్తిగత కారణాలతో సోమవారం ఉదయం ఆత్మహత్యాయత్నాకి పాల్పడిన వ్యక్తిని బ్లూకోర్టు అధికారి కాపాడిన సంఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణ శివారులోని మహబూబ్ సాగర్ చెరువు వద్ద చోటు చేసుకుంది. సోమవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో సోమేశ్వర వాడకు చెందిన శివాజీ గారి పాపిరెడ్డి కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకునేందుకు మహబూబ్ చెరువులోకి దూకగా గమనించిన బ్లూ కోర్టు అధికారి శేఖర్ (సిసి 489), జమీల్ (119)లు వెంటనే స్పందించి చెరువులో నుంచి బాధితుడి రక్షించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని పాపిరెడ్డిని ఇంటికి తీసుకుపోతే కాపాడిన అధికారులకు రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.



తహసీల్దార్ కిషన్‌ను సన్మానిస్తున్న రేషన్ డీలర్ల దృశ్యం

## తహసీల్దార్ కిషన్‌కు సన్మానం

**నాగల్‌గిద్ద, నవంబరు 28, ప్రభాతవార్త:** తహసీల్దార్ కిషన్‌ను మండల రేషన్ డీలర్ల సంఘ సోమవారం ఘనంగా సన్మానించింది, తహసీల్దార్‌కు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు గంగిశెటప్ప పాటిల్, ఉపాధ్యక్షులు కుశాల్‌రావు, ప్రధాన కార్యదర్శి బాబురావు, కమిటి సభ్యులు ప్రకాశ్, మల్లికార్జున్, ఏసప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**-ఉమ్మడి మెదక్ జిల్లా మహిళా సమైఖ్య ఇంచార్జి గీత**

**కంది, నవంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని కాశీపూర్‌లో భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని కింద పేడసి అవమాన పర్చిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సమైఖ్య ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి పెద్ద గీత మాదిగ డిమాండ్ చేశారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని అర్ధరాత్రి జెసిబితో చదును చేయడమే కాకుండా అంబేద్కర్ చిత్ర పటాన్ని అవమాన పర్చిన దుండగులనువెంటనే అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్, కేవిపిఎస్ జిల్లా నాయకులు బేగరి అశోక్, అంబేద్కర్ సంఘం నాయకులు బి రమేష్, పి యాదయ్య, పి గోపాల్, బి కుమార్, ఎం నరేష్, దళిత సంఘాలు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో మురికినీటి సమస్యను పరిష్కరించండి

**ప్రజావాణిలో స్థానికుల విన్నపం**



26వ వార్డులో ఇండ్లచుట్టు చేరిన మురికినీరు

**సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 28,ప్రభాతవార్త:** తమవార్డులోని మురికినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతు సంగారెడ్డి మున్సిపాలిటి పరిధిలోని 26వార్డు,ప్రజలు కొందరు సోమవారం సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యాక్రమంలో తమ సమస్యలతో కూడిన వినతి పత్రంను అందజేశారు. గత ఇరవై సంవత్సరాలుగా ఇక్కడ నివాసం ఉంటున్నామని, తాము ఉంటున్న ఇండ్లచుట్టు, వర్షంనీరు, మురికినీరు చేరి ఇబ్బందిగా మారిందని, మురికినీరు చేరడంవల్ల దుర్వాసన వస్తోందని, మురికినీరు తమ ఇండ్లచుట్టు నిలువకుండా,బయటకు పోయేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలో కోరారు. తమసమస్య గురించి స్థానిక వార్డు కౌన్సిలర్‌కు, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోయామని, వారు వచ్చి సమస్యను చూశారని, కాని ఇంత వరకు పరిష్కారం కాలేదని వినతి పత్రంలో పెర్కొన్నారు.తమ సమస్య పరిష్కారాని అవసరమైన తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈవిషయమై మున్సిపల్ ఆర్ఓ విజయలక్ష్మిని వివరణ కోరగ మున్సిపాలిటి పరిధిలోని 26వవార్డుకు సంబందించిన సమస్య, గురించి ప్రజావాణిలో దరఖాస్తు వచ్చిందని,సంబందిత సెక్షన్ అధికారులకు పంపడం జరుగుతుందని అన్నారు.

### క్లీనిక్‌ను ప్రారంభించిన జస్లోక్ హాస్పిటల్

ముంబైలో అత్యంత ప్రాచుర్యం పొందిన జస్లోక్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ హైదరాబాద్‌లో తమ క్లీనిక్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. హైదరాబాద్‌లో ఫంక్షనల్ న్యూరో సర్జరీ పరంగా ఉన్న సమస్య లను పరిష్కరిస్తూ ఫంక్షనల్ న్యూరోసర్జరీ డీప్ బ్రెయిన్ స్టిమ్యు లేషన్ లో అపారమైన అనుభవం కలిగిన జస్లోక్ హాస్పిటల్ మెరుగైన చికిత్సనందించే రీతిలో ఈ క్లీనిక్ ద్వారా తమ కార్యాకలాపాలు నిర్వహించనుంది. హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారం భించడం గురించి జస్లోక్ హాస్పిటల్ సీఈఓ జితేంద్ర హర్యన్ మాట్లాడుతూ ముంబైకు ఆవల తమసేవలను విస్తరించడం ఆనందంగా ఉందన్నారు.